5వ పాఠం ఏప్రిల్ 25-మే 1

# బైబిలు గ్రంథమును ఏవిధముగా చదువవలెను

**సబ్బాతు మధ్యాహ్నము** **ఏప్రిల్ 25**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : యోహాను 15:1-8; మార్కు 1:35; కీర్తన 119:105; యెహోషువ 50:4; కీర్తన 119:103,104.**

**కంఠతవచనం : "నిష్ఫలముగా నా యొద్దకు మరలక అది నాకు అనుకూలమైన దాని నెరవేర్చును. నేను పంపిన కార్యమును సఫలము చేయును" (యెషయా 55:11).**

మీకు సొంతముగా ఒక బైబిలును మొట్టమొదటగా సంపాదించుకొనిన ఆ సమయములోనికి వెనుకకు వెళ్ళి ఆలోచించుడి. బహుశః నీవొక చిన్న బిడ్డగా ఉన్నపుడు మీ కుటుంబ సభ్యులలో ఒకడు దానిని నీకిచ్చి యుండవచ్చును. లేక నీవు పెద్దవాడవైనపుడు నీవే ఆ మొదటి బైబిలు ఖరీదు పెట్టికొని యుండవచ్చు. నీవు నీ బైబిలును ఎంతగా ప్రేమిస్తున్నావు? నీకు చెందిన అతి విలువగల ఆస్తిలో నీ బైబిలు కూడా ఒక భాగమైయున్నదా? లేక ఆ బైబిలును చదువుటకు నిన్ను నీవు బలవంతము పెట్టుకొనవలసి వస్తున్నదా? నా హృదయములో దేవునికి సమీపముగా ఎదుగుటకు ఈ పుస్తకమును (బైబిలు)ను నేను ఏవిధముగా చదవవలెనని నీవెపుడైనా ఆశ్చర్యపడ్డావా? బైబిలును చదువుట నేను ఎక్కడ ఆరంభించాలి?

మార్టిన్ లూథర్ ఈ విధముగా చెప్పెను "అనేక సంవత్సరముల పూర్వము సంవత్సరము కాలములో నేను రెండుసార్లు పూర్తిగా బైబిలు చదువుట సంభవించినది. బైబిలులోని ప్రతి వాక్యము నాకు ఏమి బోధిస్తుందో అని నేను ఒక్కొక్క వచనమును చదువుట ఆరంభించాను".

మీలో కొందరు ప్రతి దినము బైబిలును చదివే వారుండవచ్చును. అయితే కొందరు వారి పుస్తకాల బీరువాలో భద్రముగా ఉంచి దానిని తెరిచే ప్రయత్నము అసలు చేయరు. తప్పనిసరిగా మనమందరము బైబిలు చదివే విధానమును, నేర్పును అభివృద్ధి పరచుకొనగలము. ఈ వారము బైబిలును ఏవిధముగా చదువుట ద్వారా దేవునికి సమీపముగా చేరగలుగుదుమో తెలుసుకుందాము. ఇంకా మేలుకరముగా ఉండే విధముగా బైబిలును అధ్యయనము చేయుటను గూర్చి నేర్చుకుందాము.

– మే 2 సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతుబడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

**ఆదివారం** **ఏప్రిల్ 26**

## సమయము (యోహాను 15:1-8)

బైబిలు చదువుట కొరకు నీవు పెందల కడనే లేచిన సమయము గుర్తున్నదా? నీవు నీ పడక మీదనే పరుండి గోడ గడియారము వైపు చూస్తూ "పడక మీద నుండి లేచుటకు

నాకు 15 నిమిషాలే ఉన్నది. నేను త్వరపడితే మంచిది అని అనుకున్నావా? అంతట నీవు వెంటనే నిద్ర నుండి వేగముగా లేచి ఒక అధ్యాయము చదువుట ముగించావా? ఆవిధముగానే నీవు చేసినపుడు సంతృప్తి కలిగినదా? లేదా? అవునా?

మనము వేగిరపాటుతో బైబిలు చదవకూడదు. తొందరగా బైబిలును చదివినచో ఆశించిన రీతిలో దీవెన కలుగదు. మొదటి నుండి చివరి వరకు బైబిలునంతటిని మనము చదువవచ్చును. అయితే దానిలో ఉన్న లోతైన చక్కని భావమును గ్రహించలేకపోవచ్చును –ఎలెన్ జి వైట్, క్రీస్తు యొద్దకు మెట్లు, పుట 90. అందుచేత కొంత సమయము తీసుకొని మెల్లగా చదవాలి.

బైబిలును చదువుట ద్వారా అనేకమైన దీవెనలు పొందవచ్చును. అయితే ఒకేసారి చాలా వేగముగా చదివితే చాలా పోగొట్టుకుంటాము. దేవుని గూర్చి ఎక్కువగా నేర్చుకొనుటకు వీలుగా ఆయన మనకు బైబిలును అనుగ్రహించెను. (మన గురించి కూడా నేర్చుకొనవచ్చును) దేవుని గూర్చిన మనోహరమైన విషయాలను తెలుసుకొనుటకు తగిన సమయమును తీసుకొని చదవాలి. అట్లా చేస్తే మనము దేవునిని ఇంకా ఎక్కువగా ప్రేమించెదము. మానవ కుటుంబమునకు దేవుడేమేమి చేసెనో, మన కొరకు ఏమి చేయుచున్నాడో వాటి చరిత్రను బైబిలు మనకు చూపును. ఈ చరిత్రను మన చేతులలో ఉంచుకొనవచ్చును. అయితే సమయము తీసుకొని ఆ మాటలను చదవని యెడల అవి మనకేమి మేలు చేయవు. బైబిలును చదువగలిగితే దేవునిని తెలుసుకొందుము (అపొ.కా. 17:11)

**నీ హృదయమును దేవుని యెడల నీకున్న ప్రేమతో నింపమని ఆయనను అడుగుము.**

యిర్మియా 29:13; కీర్తన 37:4లో పేర్కొనబడిన దేవుని వాక్యములను నెరవేర్చమని ఆయనను అడుగుము. పెందలకడనే మేల్కొని బైబిలును చదివి ప్రార్థించుటకు సహాయము చేయమని దేవునిని ఆహ్వానించు. నీ అనుదిన కార్యక్రమములో బైబిలు చదువుటకు, ప్రార్థించుటకు సమయమును కేటాయించునట్లు సహాయపడమని ఆయనను అడుగుము.

**నీ సమయము దేవునికి అప్పగించు.**

అవును. నీవు విస్తారమైన పని కలిగి యున్నావు. అనేకమైన పనులను నీవు చేయవలసి యున్నది. అయితే దేవునితో సమయము గడుపుట ముఖ్యము. నిశ్శబ్దమైన స్థలానికి ఏకాంతముగా వెళ్ళి కీర్తన 46:10 చదువుము. “యేసుకు నేను నా సమస్తమును సమర్పించెదను” అనే పాటను పాడుకొని ధ్యానించు. నీ జీవితములోని కొన్ని భాగములను యేసుకు సమర్పించని వాటి విషయము ఆలోచించి దేవునికి సమర్పించు.

**నీకిష్టములేకున్నా దేవునితో కొంత సమయము గడుపు :** నీవు ఆరోగ్యవంతుడుగా జీవించుటకు తీర్మానము తీసుకో. నీ హృదయము దేవునికి సమీపముగా ఉండునట్లు ఎన్నిక చేసుకో. ఆ ప్రయత్నము మానక అలవాటుగా చేసుకో. 21 దినాలు నీ ప్రయత్నము మానకు. పరిశుద్ధాత్మ సహాయము అవసరమని మరువవద్దు.

**యోహాను 15:1-8 చదివి ఈ వాక్యాలలో ఆయన జీవించుటను గూర్చి యేసు మాట్లాడుచున్నాడు, దీని అర్థమేమి? యేసుతో జీవించుట ఎందువలన ప్రాముఖ్యము?**

**సోమవారం** **ఏప్రిల్ 27**

**ఒక ప్రదేశము (మార్కు 1:35)**

**ప్రతి విషయములోను యేసు మనకు పరిపూర్ణమైన మాదిరి. దేవునితో యేసు గడిపిన సమయము గూర్చి మార్కు 1:35 ఏమి చెప్పుచున్నది?**

..................................................................................................

ఈ ఒక్క వాక్యము నుండి మనము అనేక విషయాలు నేర్చుకొనవచ్చును. సూర్యోదయమునకు ముందుగానే యేసు నిశ్శబ్దమైన ప్రదేశములో ఏకాంతముగా దేవునితో కొంత సమయము గడుపుటకు వెళ్ళేవాడు. నీ మనసులో యేసుని గూర్చిన చిత్రమును ఊహించుకో. యేసు గలిలయ సముద్రానికి సమీపముగా కొండ ప్రక్కన కూర్చుండేవాడు. ఎవరూ నిద్రలేవకముందే, యేసు తన తండ్రితో మాట్లాడేవాడు. ప్రార్థించేవాడు. యేసు యొక్క జీవితములో ప్రార్థనకు చాలా ప్రాముఖ్యమైన స్థానమున్నట్లు మార్కు 1:35 తెలియపరుస్తుంది. నిజముగానే ప్రతి దినము యేసుకు అవసరమైన శక్తిని ఆయన చేసిన ప్రార్థన ద్వారా పొందేవాడు. యేసు తన అనుదిన కార్యక్రమమును ప్రార్థనతో ఆరంభించవలసిన అవసరమును గుర్తించెను. మన విషయమేమిటి? మనము కూడా అనుదిన కార్యక్రమమును ప్రార్థనతోనే ఆరంభించవలసిన అవసరము ఇంకా ఎక్కువ ఉంటుంది.

"నా సన్నిధిని వెదకుడి" లేక నా సన్నిధికి రండి అని దేవుడుమనలను పిలుచుచున్నాడు (కీర్తన 27:8) దేవుడు మనకు ఇచ్చిన ఆ పిలుపునకు మనము ఈ మాటలతో జవాబు ఇస్తామని ఆయన నిరీక్షించుచున్నాడు. "యెహోవా నీ సన్నిధికి వచ్చి నీకు ప్రార్థించెదను" (కీర్తన 27:8).

**మనకు ఏమి చేయమని, దేవుని ప్రార్థించాలని దినవృత్తాంత 16:11 చెపుతుంది**

ప్రతి ఉదయ కాలమున దేవునితో కొంత సమయమును గడుపుటకు నీకు ఒక ప్రదేశమున్నదా? నీ గృహములోనే కిటికీ యొద్ద కుర్చీలో కూర్చొనవచ్చు లేక గృహము వెలుపల నిశబ్ద ప్రదేశమును కనుగొనవచ్చు, లేదా వంట గదిలో బల్ల యొద్దనైనా మంచిదే. దేవుని వాక్యమైన బైబిలునుండి యేసును గూర్చి నేర్చుకొనుటకు, యేసుతో అనుదినము గడుపుటకు నీకు అనుకూలమైన స్థలమును నీవు ఎన్నుకొనవచ్చు. మరియ యేసు పాదముల యొద్ద కూర్చుండి, ఆయనను గూర్చి నేర్చుకొనినట్లు మనము కూడా చేయవలెను. యేసు పాదములయొద్ద కూర్చుండుట అన్ని ప్రదేశములకన్నా మేలైనది (లూకా 10:39-42) ప్రతి దినము యేసును కలుసుకున్నట్లయితే ఆ సహవాసము జీవితములో అలవాటుగా మారిపోతుంది. యేసుతో ఎంత ఎక్కువ సమయమును గడుపుదుమో అంత ఎక్కువసార్లు ఆయనతో సమయమును గడుపుటకు ఇష్టపడతాము. అప్పుడపుడు మీరు యేసుతో సమయము గడపలేకపోతే చింతించవద్దు. కొన్ని సమయాలలో అత్యవసర పరిస్థితులు ఏర్పడవచ్చు. ఆవిధముగా జరిగినపుడు దేవునితో ఏకాంత సమయము గడపకుండా ఉండే పరిస్థితులు రాకుండా చూచుకొనుట మంచిది గనుక ఆ దిశగా ఎప్పుడు

ప్రయత్నిస్తుండాలి గుర్తించుకోండి. దేవునితో నీకు సజీవ బాంధవ్యము కొనసాగాలని నీ కోరికైనట్లయితే అనుదినము ఆయనతో సమయము గడుపుటకు నీవు ఎన్నిక చేసుకొనాలి. ఆశ్చర్యకరమైన వార్త ఏమిటంటే నీవు దేవునితో సమయము గడపాలని కోరుకున్న యెడల అదేదో నేడే నీవు దానిని ఆరంభించవచ్చును.

**గత వారమంతటిలో బైబిలు చదువుటలోను, ప్రార్థించుటలోను, నీవు ఎంత సమయమును వెచ్చించితివి? నీ జవాబు ఏ ఏ మార్పులు సూచిస్తుంది?**

మంగళవారం ఏప్రిల్ 28

## లోతైన బైబిలు అధ్యయనము (కీర్తన 119:105)

బైబిలును అధ్యయనము చేయుటకు నీవు ప్రవీణుడైన వాడవు కానవసరములేదు. అయితే నీవు బైబిలు చదువుట ద్వారా ఎక్కువ మేలును ఎట్లు పొందుకొనగలవు?

**ప్రార్థించు :** బైబిలును చదువుటకు ఆరంభించకముందు, మరియు "చదువుట ముగించిన తరువాత ప్రార్థించు. ప్రార్థించకుండా ఎప్పుడు బైబిలును చదవకూడదు" –ఎలెన్ జి వైట్, మహా సంఘర్షణ, పుట 599.

**చదువుము మరియు వ్రాయుము :** బైబిలును చదువుట, అధ్యయనము చేయుట ఈ రెండింటి మధ్య ఉన్న తేడా ఏమిటి? వ్రాయడము ఈ ప్రశ్నకు జవాబైయున్నది. వ్రాయుట వలన మన తలంపులు నెమ్మదిగా ఏర్పడుటకు సహాయపడును. మనము ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. దేవుని వాక్యమైన బైబిలును వ్రాయుట ద్వారా వ్రాసిన వాక్యమును లోతుగా ధ్యానించుటకు సహాయపడును. బైబిలు వాక్యములను వ్రాయుట ద్వారా వాక్యములు నిజముగా ఏమి చెప్పుచున్నవో గమనించుటకు మనకు సహాయపడును. అప్పుడు మనము ప్రభువు యొక్క బోధను, జ్ఞానమును చాలా సుళువుగా అనుసరించి నడచుకొనగలుదుము. ఏదైనా ఒక విషయాన్ని వ్రాసినట్లయితే, వాటిని ఎక్కువగా గుర్తు పెట్టుకొనగలుగుదుము" (కీర్తన 119:15,16) నీవు కొన్ని విషయాలను వ్రాయలేనప్పుడు, వ్రాయుటకు నీకు సమయము లేనప్పుడు ఏమవుతుంది? అటువంటి సందర్భములో కూడా బైబిలును చదువుటకు ప్రయత్నించుడి. ఆ అంశము మీద నీ తలంపులను ప్రార్థన వలె దేవునితో పంచుకొనుము.

**పంచి పెట్టు :** నీవు నేర్చుకొనిన విషయాలను ఎవరైనా ఇతరులతో పంచుకోండి. అట్లా పంచుకొనుట ద్వారా మనము కూడా నేర్చుకొనుటకు సహాయపడుటయే గాక ఇతరులను ప్రోత్సహించిన వారమవుతాము.

బైబిలులోనుండి చిన్న పుస్తకముతో ఆరంభించు. (యోనా, మార్కు, ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక లేక 1యోహాను) నీవు పంచుకొనిన ఆ పుస్తకమును ఆరంభము నుండి చివరి వరకు చదువుము. ప్రతి వాక్యమునకు సంబంధించి కొన్ని వాక్యములకు సంబంధించి లేక ఒక అధ్యాయనముకు సంబంధించి ఈ క్రింద సూచించిన ప్రణాళికను అనుసరించుడి.

1. నీవు చదువుచుండగా పరిశుద్ధాత్మ నిన్ను నడిపించుట కొరకు, నీవు చదువునపుడు నీ హృదయము మెత్తబడేటట్లు చేయమని దేవుని ప్రార్థించు.

2. ఒక బైబిలు వాక్యమును గాని, కొన్ని వాక్యాలను గాని లేక ఒక అధ్యాయనమును ఎన్నిక చేసుకో.

3. నీవు చదువుచుండగా నీ వాక్యాలను వ్రాయుము లేక వాక్యములోని ప్రాముఖ్యమైన భాగాలను వ్రాయుము.

4. నీవు ఎంచుకున్న వాక్యములను భావాలను క్రింద గీత గీయుము.

5. గీత గీయబడిన భావముల యొక్క అర్ధము వ్రాయుము.

6. ఈ భావములను గూర్చి ప్రార్ధించుము. దేవునితో నీకున్న బాంధవ్యము ఏవిధముగా మార్చి వేయును?

7. నేడు ఈ భావాలను ఎవరితోనైనా పంచుకొనుటకు ఆలోచించుము.

“దేవుని యొక్క ప్రేమ, అనుగ్రహములో ఆయన ప్రజలు ఎదగాలి. ప్రజలుగా వారు ఎదుగుచుండగా దేవుడు వారికి మరింత అవగాహనను అనుగ్రహించును గాక. అప్పుడు వారు బైబిలును గూర్చి మంచి విషయాలను అర్ధము చేసుకొనుటకు దేవుడు వారికి తోడ్పడును. క్రైస్తవ సంఘచరిత్ర అంతటిలో దేవుని ప్రజలకు ఈ అనుభవము సహాయము చేయును. ఈ అనుభవము మానవ చరిత్ర అంతము వరకు నిలిచియుండును –ఎలెన్ జి వైట్, గ్రంథకర్తలకు హెచ్చరికలు, పుటలు 88,89

**మరియొక గ్రంథము నుండి ఎత్తి వ్రాసిన వర్తమానము ఏవిధముగా నీ జీవితములో సత్యమవుతుంది? ఈ ప్రశ్నకు జవాబుగా కీర్తన 119:105 చదువుడి.**

**బుధవారం** **ఏప్రిల్ 29**

## ఒక రెట్టింపైన ఆశీర్వాదము (యెషయ 50:4)

అనేకవిధములుగా బైబిలును మనము చదువవచ్చును. ఒక వచనమును, ఒక అధ్యాయమును, ఒక అంశమును ఒక మాటను లేక బైబిలులోని పుస్తకము లైనను చదువవచ్చును. లోతైన అర్ధమును గ్రహించుటకు ఎలెన్ జి వైట్ యొక్క వ్రాతలతో కలిపి కూడా మనము బైబిలును చదువవచ్చును. ఇంటి వెలుపలికి వెళ్ళి ప్రకృతిలో నడుచుకుంటూ బైబిలులోని అంశమును గూర్చి ఆలోచించవచ్చును. లేక స్నేహితునితో కలిసి లేదా చిన్న గుంపుగా ఏర్పడి అందరూ కలిసి బైబిలును చదువవచ్చును.

నూతన అనుభవములు మరియు నూతన సాహసకృత్యములతో మన స్నేహమును సజీవముగా నిలుపుకొనవచ్చును. అదేవిధముగా దేవునితో మన అనుదిన విధులను ప్రేరేపణ మరియు క్రొత్తదనముతో నిర్వహించుకొనవచ్చును. అది ఎట్లు సాధ్యమవుతుంది? అవును ముందుగా చర్చించిన అనేక వేర్వేరు ప్రణాళికలలో ఏదో ఒక దానిని ఉపయోగించి నూతన ఉత్సాహముతో బైబిలును చదువుకొనవచ్చును. మనము నేర్చుకొనవలసిన విషయాలు ఎల్లప్పుడూ మిగిలే ఉంటాయి.

నీవు నేర్చుకున్న విషయాలను ఇతరులతో పంచుకొనవచ్చును. ఏమి నేర్చుకున్నామో మనకు ఎంతవరకు తెలుసో, దొరికిన సమాచారమును జాగ్రత్తగా గుర్తించుకొనగలమో ఈ విషయాలన్నింటిని గూర్చి మనము ఇతరులకు వివరించగలము. అదే సమయములో మనకున్న విశ్వాసము బలముగా ఎదుగును. అటువలెనె, ఇతర వ్యక్తుల విశ్వాసము కూడా బలముగా ఎదుగుటకు ఆస్కారమున్నది. మనము ఇతర మనుష్యులతో మనకు తెలిసిన దైవ సంబంధమైన

సత్యములను పంచుకొనినప్పుడు ఆ సమయములోనే మనము కూడా ఎక్కువ నేర్చుకొనగలుగుదుము.

మన అనుదిన చర్యలో భాగముగా చేసిన బైబిలు అధ్యయనము ద్వారా మనకు వచ్చిన దేవుని వాగ్దానము అది కేవలం మన కొరకు మాత్రమే కాదు అని కూడా త్వరలోనే గుర్తిస్తాము. నీవు బైబిలు చదువుట ద్వారా వచ్చిన దేవుని వర్తమానము అది ఇతర ప్రజలకు కూడా చెందిన వర్తమానమైయున్నది.

**యెషయా 50:4 చదువుడి. దేవునితో ఒక సన్నిహిత సంబంధమును కలిగియుండే విషయమై ఈ వాక్యము మనకు ఏమి చెప్పుచున్నది? ఇతర ప్రజలతో మనకు ఉండవలసిన బాంధవ్యమును ఈ బైబిలు సత్యము ఏవిధముగా మార్చి వేయును?**

మన వ్యక్తిగత బైబిలు అధ్యయన సమయము మనలను బలమైన వారినిగా చేయును. బలమైన వారముగా ఉన్నపుడు ఆ దినమున ఎవరిని కలుసుకుంటామో వారిని మనము ప్రోత్సహించవచ్చును. అప్పుడు బైబిలు అధ్యయనమునకు వెచ్చించిన సమయము ఒక రెట్టింపైన ఆశీర్వాదముగా  పరిగణింపబడుతుంది.

మన ఆధ్యాత్మిక జీవితములు ఒక పరుగుపందెము వంటివి. నీవు తలపెట్టిన ఈ పరుగు పందెమును ముగింపు పంక్తి లేక గీత వరకు మనము పరుగెత్తే విధముగా సహాయపడమని ప్రభువుని వేడుకుందాము. పరుగు పందెములో పాల్గొనే వారికి లభించే బహుమతి పైనే మన కనుదృష్టిని నిలుపుదాము. ఆ బహుమతే యేసుతో నిత్యజీవము. (ఫిలిప్పీ 3:14) మీ బైబిలు అధ్యయన సమయములను కొన్నిటిని మీరు తప్పిపోయినను నిరీక్షణ లేని వారి వలె చింతించవద్దు. దేవునితో నీవు కలిగియున్న బాంధవ్యము నీ అనుదిన అధ్యయన సమయము నీ ప్రార్థన సమయము దినదినము బలపడునట్లు నీ జీవితములో ఎన్ని మార్పులు చేసుకొనవలసి వచ్చినను అన్ని మార్పులను చేసుకొని బలపడి పరుగుపందెములో కొనసాగు. నేడే మనము దేవునిని తెలుసుకొనవచ్చును (యోహాను 17:3) అదే నిత్యజీవము. బైబిలు చదువుటలోను దేవునితోను సమయము గడిపినచో జీవితాలు మార్పు చెందును.

**ఈ వారము కంఠతవచనము చదువుడి. దాని భావమేమి? బైబిలులో నీ క్రమము ప్రకారము ఏమి చదువుచున్నావు? నీ అనుభవ జ్ఞానము పంచుకొనుటకు ఆలోచించు. సహాయముకై దేవుని ప్రార్థించు.**

## గురువారం ఏప్రిల్ 30

## ఎంతో మధురమైనది (కీర్తన 119:103,104)

కీర్తన 119:103,104లో దేవుని మాటయైన బైబిలు తేనెతో సమానమని కవి వర్ణించెను. సంతోషము మరియు ఇష్టమునకు ఒక పద చిత్రముగ 'తేనె' అనే మాట ఉపయోగించబడెను. కవి ఈ విధముగా "నీ వాక్యములు నా జిహ్వకు ఎంతో మధురములు అవి నా నోటికి తేనె కంటె తీపిగా నున్నవి" (కీర్తన 119:103).

**'నీ ఉపదేశము వలన నాకు వివేకము కలిగెను' (కీర్తన 119:104 అని ప్రభువుతో కవి ఏ భావముతో చెప్పెను? ఆ భావము ఎందుకంత ప్రాముఖ్యము? బైబిలు అధ్యయనము**

**ఏవిధంగా ఉపయోగపడుతుందని, బాగుగా అర్థము చేసుకొనుటకు ఏవిధముగా సహాయము చేయును?**

........................................................................................................

నిజముగానే దేవుని మాటలు మన ఆత్మలకు చాలా తీపిగా నుండును. ఈ జీవితము మనకు అనుగ్రహించేదేదైనా దేవుని మాటలతో సమానమైనది కాదు. దేవుని మాటలు వ్యత్యాసమైనవి. నీ హృదయములో దేవునికి చాలా దూరముగా ఉన్న భావము కలుగుచున్నదా? ఆయన మాటలు సజీవమైన నీరు వంటివి అని తెలియజేసే విషయాన్ని నీవు చదువవచ్చును. వేరే విషయాలేమియు కూడా దేవుని కొరకు మనకున్న దాహమును తీర్చలేవు.

**యెషయా 55:1-13 చదువుడి. అటు తరువాత ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి.**

- బైబిలు అనబడే దేవుని మాటను "తినిన" ప్రజలకు ఆయన ఏమి అనుగ్రహించును?
- ఈ వాక్యములలో దేవుడు నీకు ఎటువంటి ఆహ్వానము ఇచ్చుచున్నాడు? ...............

........................................................................................................

దేవుడు నిన్ను ఏమి చేయమని కోరుచున్నాడు? ..............................................

........................................................................................................

-దేవుడు నీకు చేయుచున్న వాగ్దానము ఏమిటి? ..............................................

........................................................................................................

దేవుని యొక్క సజీవమైన మరియు శక్తివంతమైన మాట మన హృదయములను తట్టి యేసునందు మనము ఎదుగునట్లు ఆయన మనకు సహాయము చేయును. మనలో ఎదుగుదల కావాలని మనము కోరుకొనిన యెడల బైబిలును అధ్యయనము చేయుటకు మనము సమయమును వెచ్చించాలి. దేవుడు మనకు బోధించిన ప్రతి విషయమును అనుసరించి నడుచుకొనుటకు మన సంసిద్ధతను తెలియపరచవలసియున్నది.

**బైబిలు ఈ విధముగా చెప్పుచున్నది. "యెహోవా మీకు దొరుకు కాలమునందు ఆయనను వెదకుడి. ఆయన సమీపములో వుండగా ఆయనను వేడుకొనుడి" (యెషయా 55:6) దీని అర్థమేమి? ప్రభువు నీ కొరకు చూపే మార్గములు ఏమిటి?**

**శుక్రవారం** **మే 1**

## అదనపు అధ్యయనము

దేవుని గూర్చి తెలుసుకొనుటకు బైబిలు అధ్యయనము మనకు సహాయపడుతుంది. దేవునితో మన బంధుత్వము ఎదుగుటకు బైబిలు సహాయపడుతుంది. మనము ప్రేమించుచున్న దేవునితో నిత్యజీవము కలిగి యుండుట అనగా శాశ్వతకాలము జీవించుట అని అర్థము (యోహాను 5:39; యోహాను 17:3).

ప్రకటన 3:20లో యేసు మనతో ప్రేమతో కూడిన బాంధవ్యమును కలిగియుండాలని

కోరుచున్నట్లు చదువుచున్నాము. ఎల్లప్పుడూ దేవుని గురించి ఎక్కువగా నేర్చుకొనవచ్చును. ఎక్కువ జ్ఞానము మరియు వివేకము కొరకు ఎల్లప్పుడు బైబిలును పరిశోధించవచ్చును. అనేకసార్లు చదివిన వాక్యము నుండి, వృత్తాంతములనుండి కూడా ఎన్నో క్రొత్త విషయాలు నిరంతరము నేర్చుకొనవచ్చు. మనకు ఎంతో తెలుసు అనుకున్న సందర్భాలలో కూడా బైబిలు నుండి ఇంకా ఎన్నో విషయాలను నేర్చుకొనుచుండవచ్చు. ఇంకా ఎక్కువ సత్యములను కనుగొనుటకు బైబిలును అన్వేషించే పనిలో కొనసాగవలసి యున్నాము. భవిష్యత్ కాలమునకు సంబంధించి ప్రత్యేక వర్తమానములను చదవాలని ప్రతి ఒక్కరిని దేవుడు కోరుచున్నాడు. –ఎలెన్ జి వైట్ గ్రంథకర్తలకు మరియు సంపాదకులకు హెచ్చరికలు, పుట 41.

"మనము ఏమి చెప్పాలని కోరుదుమో దానిని చెప్పే విధముగా బైబిలును ఒత్తిడికి గురి చేయరాదు. మన భావములతో అంగీకరించే విధముగా బైబిలు వాక్యాలను ఉపయోగించకూడదు. బైబిలును మనము ఏవిధముగా చదువవలెను? మన బోధనలతో అంగీకరించునట్లు బైబిలుపై ఒత్తిడి తీసుకొని రావచ్చునా? లేక మన భావాలను బైబిలు యొద్దకు తీసుకొని వెళ్ళి వాటితో బైబిలు ఏకీభవిస్తున్నదా లేదా అని చూడకూడదు. చాలామంది బైబిలు చదువుదురు. అయితే వారు బైబిలునందున్న ప్రశస్తమైన సత్యమును గ్రహించలేరు. బోధించే విషయాలతో బైబిలు ఏకీభవించలేకపోవచ్చును. అనేకమంది వారి సొంత భావాలతో బైబిలును అంగీకరించేవిధముగా బైబిలు వివరించే భావమును మార్చివేసి, వారి స్వంత భావమును ఆ వాక్యములకు అంట గడతారు" – ఎలెన్ జి వైట్, గ్రంథకర్తలకు మరియు సంపాదకులకు హెచ్చరికలు, పుట 36.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. నీవు బైబిలును చదివేటప్పుడు నీ హృదయములో ఏమున్నది? నీ హృదయము గర్వముతో నిండియున్నదా? నీ జవాబు అవునన్నట్లయితే ఎక్కడ మార్పు సంభవించాలి? బైబిలును చదివేటప్పుడు గర్వము లేని హృదయము ఎందుకు అవసరము? నీవు ప్రభువునకు ఎందుచేత సంపూర్ణముగా సమర్పించుకొనవలెను?

2. బైబిలు చెప్పే విషయాన్ని అంగీకరించుటకు నీ యొక్క భావమును ఎందుకు విడనాడవలెను? ఆ భావాలను గూర్చి దేవుని ప్రార్థించు.

3. నీవు బైబిలును చదివేటప్పుడు ఏదో క్రొత్త భావమును, ఆసక్తి కలిగించే విషయమును కనుగొనాలి అని ఎందుకు ప్రయత్నించకూడదు? అందులో ఎదురయ్యే ప్రమాదము ఏమిటి? అంతకు పూర్వము నీవలె ఇతరులలెవ్వరు ఆ విధముగా తలంచి యుండకపోవుటకు కారణమేమైయుంటుంది? ఇటువంటి ఆలోచన ఎందుచేత స్వార్థపూరితమైనదై యుంటుంది? ఇట్టి స్వార్థపూరితమైన అబద్ధ భావజాలము బైబిలు సత్యమును తిరస్కరించే ప్రమాదమున్నందున అట్టి ఆలోచనలకు ఎందుకు దూరముగా ఉండాలి?

❋✶❋